


# తెల్లచీర

ఎ.వి. సీతారామమూర్తి

“వీరా దగ్గర డబ్బులుండకపోతే పన్నెండుకు బజారుకు రమ్మంటారు?”

—అంతే అంది సుశీల. అంతే ఐతే మాత్రం! దాని వెనుక ఎంత అర్థాన్ని

యిమిడ్చి పెద్దకళ్ళను మరింత పెద్దవి చేసి తిప్పుతూ అడిగింది.

అంటే మూడురోజులనుండీ డబ్బులు లేవని చెబుతున్నదంతా ఉత్త నాటకమని రుజువుచేసేందుకేగదా! అయినా అంత అనుమానం ఉండికూడదు మనిషికి. ఫస్టొచ్చేసరికల్లా జీతం డబ్బులు మూడొందలూ సుశీల చేతికే యిస్తున్నాడు. తనక్కావలసిన వదో పరకో తిరిగి ఆమే యిస్తుంది. జీతానికి మించి పై ఆదాయం తనకులేదని అందరితో బాటు సుశీలకూ తెల్సు

పోనీ యేదైనా మందుల బిల్లు మధ్యలో వచ్చిందనుకున్నా పెట్టిన అర్జెల్లకు గాని చేతికిరాని మందుల బిల్లుల సంగతికూడా ఆమెకు తెల్సు.

పోయిన నెల కొన్న పాతిక రూపాయల మందులూ అప్పుడే అయిపోయాయి. ఆ డబ్బును గురించి మాత్రం ఆర్జెల్లూ కళ్ళు కాయలు కాచేట్టూ ఎవరు చూడక తప్పదు.

ఇకపోతే- పెళ్ళయిన మరుసటి నెలనుండే యింటికీ, పెట్టెకీ ఒకటే తాళం కావడంతో, దాన్నిగూడ ఎప్పుడోగాని ఉపయోగించకపోవడంతో తాళాలు వప్పజెప్పే పరిస్థితి ఏర్పడకపోయినా. జీతం మాత్రం వప్పజెప్పేవాడు! అప్పట్నుంచీ నెయ్యిమొదలు ఉప్పువరకూ, ఇంటిదె మొదలు తోటకూరవిక్కకీయిలసిన గాకే వరకూ అన్నీ ఆమే చూసుకుని ఖర్చు చేసేది.

"ఖర్చుపెట్టగానే సరిగాదూ. లెక్కలు కూడా రాయాలిసుమా!" అని తనన్నప్పుడు సుశీలకు కోపం వచ్చింది. వచ్చినా మరుసటి నెలనుంచీ అణా పైసలతో లెఖ్ఖలు రాసి చూపించేది!

కానీ అవన్నీ తనకెందుకు? లెక్కచూచుకోకపోతే అన్నిట్లోనూ ఎక్కడేనా ఎవరికేనా ఎక్కువీయ్యవచ్చు. ఒక్కొక్కప్పుడు ఖర్చుచేసిన పైకం లెక్కకు తేలక పోనూవచ్చు. అందుకే రాయమన్నది కూడ! అంతమాత్రందానికి ఆ దేదో ఆమెను నమ్మనట్లు భావిస్తే ఇంకెందులో పడ్డం?

మొన్నటికి మొన్నా అలాగే. జీతాలందుకున్న ఐదోరోజు "యేమండీ. అందరికీ యిచ్చెయ్యగా నా దగ్గర ఇరవై మిగిలింది. బియ్యం తప్ప ఇంట్లోకేం తెప్పించలేదు" అంది. ఆ మాట విన్నప్పుడు తనగుండె ఎలా కొట్టుకుందనీ! మిగలక పోతే తనుమాత్రం ఎక్కడనుండి తెస్తాడు! అప్పుచేదామన్నా నెలాఖరుకాదు. అయిదో తారీఖునే అప్పడిగితే మొఖంమీదకాదు నోట్లో వుమ్మేస్తారు. ఉమ్మితా అప్పిస్తారా అంటే అదీ వుండదు.

"ఏంచేశావదంతా. ఇలా ఖర్చుపెడితే నా వల్లకాదు. రేపు ఫను జీతం అందుకుని ఎక్కడికన్నాపోతాను. దాంతో మీకు డబ్బు విలువ. నా విలువా కూడా తెలిసొస్తుంది" అంతే! అదేమాట తనన్నది. మూడొందలు తెచ్చుకుంటున్నవాడు ఆ

మాత్రం అనకూడదా యేం? ఆ మూడొందల కోసమే ఆఫీసులో ఎన్ని తిట్లుతినాలో ఎందర్ని కాకాపట్టాలో పనెక్కువైతే ఎన్నిరాత్రులు ఓటీ లేకుండాపనిచెయ్యాలో యివన్నీ ఆమెకేం తెలుస్తాయి;

పొద్దున్న పోయి అర్ధరాత్రొస్తారు. ఓటీ ఎక్కువే వుంటుందంటారు అంతా. అది పట్టుకుని గదమాయించేస్తే నేనేం చెప్పను?

"ఆ మాటే మా ఆఫీసర్నడుగు" అనాలనిపిస్తుంది. అంతకంటే తనుమాత్ర మేం చెయ్యగలడు? ఆ కష్టనష్టాలన్నీ ఆమెకెలా చెప్పుకోడం. యింతకీ పై మేదీ?

"మీరలా ప్రతిదానికీ ఖర్చడిగితే నే చెప్పలేను బాబూ అంతకంటే మీరే దగ్గరుంచుకొని ఖర్చుపెట్టండి తెలుస్తుంది. అంతేగాని తగలేశావ్ అని నన్నంటే నే పడను" అంది విసురుగా. ఆయినా అదా వరస? అలాగ చెప్పేది?

"యేవండీ? ఇదుగో మీరిచ్చింది. ఇది బియ్యానికి. ఇది పాలవాళ్ళకి ఇది వాడికి. ఇది పీడికి. ఇదీ మిగిలింది. ఎలాగం
మరి?" అంటే ఎలావుండేది. పాపం తనుమాత్రం యేం చెయ్యగలదని స
పెట్టుకుని నాలుగు రాళ్ళు పుట్టించవచ్చు

అలా చెప్పిందేకాకుండా మరి మూడ
రోజులవరకూ మాటామంతీలేదు. పైగా కూరన్నా లేకుండా వడ్డన.

మూడోరోజు తెగించి యేం అని అడిగితే 'కూరలెలా మండిపోతున్నాయో మీకేం తెల్సు? రోజూ కూరైతే యెల
జరుగుతుంది సంసారం? ఆ కూరలదాని దగ్గర అరువు పుచ్చుకుని దాంతో నేనర
లేనుబాబూ? అంతకంటే చారునీళ్ళు పోసుకుతింటే సరి?' అంది. బాగా స
అంది. అలా అంటే తనుమాత్రం కాద
టాడా? రోజుకు దగ్గరదగ్గర రూపాయవ
తుంది కూర ఖర్చు. ఎలా చూసినా నెలకు పాతిక- ఎక్కడ మిగిలేదిసింది?

రెండురోజులు రాజీపడ్డ తర్వాత ష
గొడవ-

"మీ చాకలి వెధవా నెలకో రేవు పెడ
తాడు. నాకా వున్నవి ఆరు చీరలు. ఈ

---

మనిషి కోర్కెల పుట్ట!

కానీ కనీసపు కోర్కెలు తీరని మనుష్యులు కూడా వున్నార
పవిత్ర భారతం అనే ఈ దేశంలో!

---

రేవుకో మూడు. ఆ రేవుకో మూడు. అందులో రోజూ మావాడి ఉచ్చతో ఊరేవి రెండు- నేనెలా చావను? ఈ నెల నాకు మరో నాలుగు చీరలన్నా కొనకపోతే కుదరదు. అందులోనూ వచ్చేది చలికాలం- గడుపుకోలేను-'' ఇదీ వరస- నిజమే! ఆమె చెప్పిందంతా కరక్టే! రాత్రులు పంటాడి ఉచ్చతో తడిసిన చీరలతోనేగడిపేస్తోంది. చలికాలం మరీ ఇబ్బందేమరి! తనకీ ఆలోచన ఎప్పుడో వచ్చింది. కొనాలి. తప్పదు. కానీ డబ్బో! ఆ మందుల బిల్లు వచ్చినా బాగుణ్ణు- బోనసు రావడానికి యింకా రెండు నెలలు పైముంది. ఈలోగా ఎన్ని దుప్పట్లు చిరుగుతాయో-ఎన్ని తువ్వాళ్ళు మాయమౌతాయో ఎన్ని చొక్కాలు తనువులు చాలిస్తాయో యేమో! అంత ముందుచూపున్నా కష్టమే మరి!

''మీకంటే నాలుగు చొక్కాలేవున్నా ఇంటికొచ్చిన వెంటనే ఒంకీకి తగిలిస్తారు. మళ్ళీ బయటికెళ్ళేప్పుడు భుజాన్నేసుకుంటారు. మా కలా కుదుర్తుందా? యీతడీ, ఈ రొచ్చూ. రోజుకు రెండుసార్లు తడిపితే చివికిపోకేమౌతాయి? ఇంతకీమాట్లాడరేం? పోనీ పెళ్ళికి కొన్న ఆ రెండు టెరీకాటన్ చీరలు కట్టేసుకోనా? మళ్ళీ బయటికెక్కడికన్నా కట్టుకు వెళ్ళాలంటే మరేంవుండవు. ఆ పైన మీ యిష్టం!'' సుశీల అభిప్రాయం మంచిదే కావచ్చు. కాపీ అడిగే తీరులో ఆ దండింపేమిటి? యేమన్నా అంటే వస్తుంది పేచీ-


''సరేలే- రేపు ఫస్టుకెలాగో ఒక చీర కొంటాలే'' అంటే పోనీ తను సంతోషించాలా- ''ఒక్కటి నాకేం అక్కర్లా. కొత్తదొచ్చేసరికి ఒక పాతది పోతూంటే నాకేం సుఖం? కొంటే నాలుగు కొనండి. లేకపోతే మానెయ్యండి'' అంటుంది. యింకేమనడం?

మౌనంతోనే సుశీలనిగెలవాలి. రెండు రోజులుగా మనసులు బాగోలేవుగదా. పోనీ కూరల మార్కెట్టుకు కల్సివెడితే కొంత హాయిగా వుంటుంది. ఎలానూ తనదగ్గర మొన్న వాళ్ళన్నయ్య ఇచ్చిన పది వుందిగదా అప్పుతీసుకోవచ్చు అనుకుంటే చీరతీసికట్టుకోబోతున్నదల్లా 'మీ దగ్గిర డబ్బులుండకపోతే నన్నెందుకు బయల్దేరమంటారూ?' అంటుందా? ''అది కాదు సుశీలా! నిజం! నీ దగ్గరే అప్పు

---

※ N. C. C. ఆఫీసర్:- ఏమోయ్ రాజూ నీవు N. C. C. లో ఎందుకు చేరదలుచు కున్నావ్?

రాజు: ''టిఫిన్ కోసం''




పుచ్చుకోవాలనుకున్నా! రేపు ఫస్టుకి యిస్తాలే'' అంటే నమ్మాలా!

''పోదురూ మీ అబద్ధాలూ మీరూను'' అంటూ విసురుగా వెళ్ళిపోయింది.

''చివరకి సంసారం నాన్నా పురీ తరవుతుంది. నాదగ్గర లేవన్నా నమ్మవేం! అంటే నీలా నాకు దాచుకోడం చేతకాదు. ఈ మాటలు కొంచెం కోపంగానే వచ్చాయి.

చీరకట్టుకు వచ్చినదల్లా తన కోపం కాబోలు క్షణంలో వెళ్ళి చీర మార్చేసు నవి పుస్తకం పట్టుకుపోయి పెరట్లో కూర్చుంది.

సుబ్బారావు ఆలోచనల్లోంచి తేరుకు న్నాడు. గదంతా చీకటితో నిండివుంది. లైటు వేసుకుందామనుకుంటూనే, పోనీ యిలాగైనా కొంత ఆదా అనుకుని ఆ పనినుండి విరమించుకుని ఆలోచనల్లో మునిగిపోయాడు.

నాలుగేళ్ళకు పూర్వం సుశీలను తనకు తెలియదు. తను సుశీలకు తెలీదు. పెద్దల ద్వారా పెళ్ళికారణంగా యిద్దరూ కలిశారు సంబంధం బావుందనుకున్నారు యిరు పక్షాలవారూ.

''ఎర్రగా సన్నగా బావుంది'' అను కున్నాడు సుబ్బారావు.

''అబ్బాయి అర్భకమైనా బాగానే వున్నాడు అనుకుందామె.

''జంట బావుంది'' అన్నారందరూ పెళ్ళయాక.

పెళ్ళవటంతోనే తమ తమ గూళ్ళ

లోంచి ఎగిరి వేరే అద్దె గూటిలోకి మరో ఊళ్ళో ప్రవేశించారు దంపతులు.

అలాగే కొత్తకాపరంలోకి అడుగు పెట్టారు సుబ్బారావూ సుశీలా. యేడాది తిరిగేసరికల్లా సుపుత్రుడు!

గదిలో లైటు వెలిగించి వంటింట్లోకి వెళ్ళిపోయింది సుశీల. కంచాలూగిన్నెలూ పెద్దపెద్దశబ్దంతో సుబ్బారావుని ఈ లోకం లోకి తెచ్చాయి.

కడుపులో ఆకలి కావ్‌మంది. ఎక్కువ ఆకలేస్తే సుబ్బారావుకి తేన్పువస్తుంది. ఆటువంటి సమయాల్లో "భోజనం యిప్పుడే అయినట్లుంది" అన్నవాడూ లేకపోలేదు. కానీ అప్పుడు సుబ్బారావుకి ఆకలికంటే కోపం ఎక్కువౌతుంది.

"అన్నంపెట్టాను" సుశీల మాటలు వంటింటి గుమ్మందగ్గరమండి వినిపించాయి. దగ్గరకొచ్చి పిలిస్తే వెళ్ళనున్నుగా తినే ఆకలి వుంది. కానీ ఆమె మాట తీరును చూస్తే తినకపోతేనేం అనుకొని ఊరుకున్నాడు. సుశీలకూడా అప్పుడంతే కన్నా ఏమనలేదు. అయిదు నిముషాలు పోయాక "పిలిస్తే మిమ్మల్నికాదూ. ఎన్నిసార్లరవాలి? అంది. పుండు మీద కారం జల్లినట్లయింది సుబ్బారావుకి. కానీ తగువేసుకుంటే నష్టపోయేది తనే. కడుపులో యిప్పటికే పేగులు చుట్టుకుపోతున్నాయి. సుశీలతో వాదిస్తే యిక పస్తే. తను తినొచ్చి పడుకుని 'పిలిస్తే వచ్చారు గాదు. పైగా తగువేశారు. మీ అన్నం మీకు పెట్టడానికీ పెట్టకపోవడానికీ మధ్య నేనెవర్ని" అంటుంది మర్నాడు.

అందుకే సుబ్బారావు అటువంటి పరిస్థితిని కల్పించదలచుకోలేదు. రాజీకిరావాలనే ప్రయత్నంతో మాటల్ని హాస్య ధోరణిలోకి మార్చేశాడు.

నవ్వేనూ. ఆనందాన్ని ఆపుకోలేని మనిషి సుశీల అది అతనికి బాగా తెల్సు.

"అన్నంపెట్టానూ అంటే ఎవరికని? ఎవర్ని ఉద్దేశించి అనుకోవాలి?"

"ఇంకెవరితో అంటాను ఈ ఇంట్లో "పసినాగన్న ఉన్నాడు??"

"బాగుంది వరస- చూస్తుంటే ఆకలిగా వున్నటు లేదు- ఆఫీసులో ఎవర్నో ఆర్పి యేదో పార్టీ కొట్టేవుంటారు, నేనాకలితో మాడిపోతున్నా బాబూ!"

సుశీల మాటలనదను చేసుకున్నాడు సుబ్బారావు.

"పోనీ నన్ను వుద్దేశించే అన్నావనుకో అన్నం పెట్టాను రండీ అనొచ్చుగా—"

ఈ సారి సుశీల లేచింది—

'రండీ అంటే నన్ను 'రండీ' అంటావా? అది తిట్టు అని అంటిరి. పైగానే నలాపిలవలేదని వింటెందుకు?"

సుశీల మాటకు నవ్వొచ్చింది సుబ్బారావుకి—

సుబ్బారావు తూర్పువాడు సుశీల పడమటి పిల్ల వాళ్ళ మాటలలో ఎంతో తేడా వుంది.

యే మైతేనేం సుబ్బారావు లేచి కాళ్ళు కడుక్కొని పీట మీద కూర్చొని అన్ని గిన్నెల వంకా చూశాడు. కూర చేసిన జాడ ఎక్కడా లేదు.

''రేపు పేపర్లో వేయిస్తే బాగుణ్ణు'' లోపల అనుకోవలసింది విట్టుగా పైకే అన్నాడు.

'యెది ఈ 'రండి' గురించా లేక నా చీర గురించా'' అంది సుశీల అదే ధోరణిలో.

'కూరగిన్నె కనబడక పోతేనూ....' నశిగాడు సుబ్బారావు 'అదెందుకు మధ్య? కూరల కెళ్దామని తగువేసుకున్నారుగా ఈ రోజు కంది పొడుమే మరి?''

''పొడుమేమిటి పొడుం ముక్కు పొడుం లాగ నాకు మాత్రం కంది గుండ వెయ్యి'' సుశీల మాటను ఎత్తి పొడిచాడు.

'గుండో ముండో నాకదేం తెలీదు నే చేసి దబ్బుకెత్తింది కంది పొడుం మాత్రమే కావలిస్తే వేస్తా పట్టండి''

సుబ్బారావుకి మరో పాయింటు దొరికింది దాంతో తన ధోరణి నాప దల్చుకోలేదు.

''పొడిట పొడి ఉంగరంలో వేసుకునే పొడిలా''

సుశీల క్షణంపేపు మాట్లాడక పోయే సరికి సుబ్బారావు కాలరెత్త బోయాడు. సమయానికా కాలరు తాలూకా చొక్కా వంటి మీద లేకపోయింది గాని అంత పనీ చేసేవాడే.

''అతి తెలివికి సంతోషించాం గాని ఉంగరంలో వేసుకునేది పొడిగాదు దాన్ని రాయంటారు కావలిస్తే ఎవర్నన్నా అడిగి రండి''

సుశీల పుంజుకుంది దెబ్బకు దొరక్కుండా.




ఏజెంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)

'రాయంటే తెలీదూ రోడ్డేయించటానికి మున్సిపాలిటీ వాళ్ళు ఎన్నికల ముందు మన సందు మొదల్లో పోయించలా అవీ రాళ్ళంటే ఇంకా అక్కడే వున్నాయి కావలిస్తే చూడు అవెక్కడా ఉంగరాల్లో వేయించుకోరు' సుబ్బారావు యింకా గొంతు మూయనే లేదు సుశీల అందుకొంది.

'రాళ్ళూరత్నాలూ' అంటా రెవరన్నా వొళ్ళూ రత్నాలూ అనరు. కావలిస్తే బంగారపు షాపాయన్ని కనుక్కోండి ఎలాగూ నగలూ, గాజులూ చేయించేది లేదు ఈ విధంగా నన్నా బంగారపు షాపులోకి వెళ్తారు" అంది సుశీల

ఆ దెబ్బతో కూలి పోయాడు సుబ్బారావు కూలి పోయి ఓటమిని మౌనంగా అంగీకరించి కంది పొడుమే వేసుకు తిని లేచాడు.

వారం రోజులు గడిచాయి.

సుబ్బారావు, సుశీల మధ్య చిన్న చిన్న తుంపర లేగాని పెద్ద తుఫాను చెలరేగ లేదు.

ఉన్నట్టుండి ఓ రోజు సుబ్బారావుకో సంతోష వార్త తెలిసింది. దాంతో తనాశ్చర్య పోయి. కొయ్యబారి పోబోయి తమాయించుకు వూరుకున్నాడు.

సుశీల తనమాట కెదురు చెప్పక. కోరిక దాంపత్యం సాగించినా; చిన్నప్పుడు కాలేజీలో తను ప్రేమించిన ఫలానా వసుంధర యిప్పుడొచ్చి పెళ్ళి చేసుకోమ్మన్నా తను ఓవర్ టైం పని చేసిం దానికి ఆఫీసు వాళ్ళు ఎలవెన్సు యిస్తామన్నా. తన సీటు మారుస్తున్నా రన్నా. ప్రభుత్వం జీతాలు హెచ్చించి ధరలు తగ్గిస్తోందన్నా. రూపాయకు కిలో బియ్యం క్యూలో కాకుండా విడిగా దొరుకుతున్నాయన్నా హర్యానా లాట్రీలో ఫస్టు ప్రయిజొచ్చిందన్నా, ఎప్పుడో పోయిన తాత మళ్ళీ కళ్ళముందు కన్పించి అతను పేకాటలో పోగొట్టుకున్న ఆస్థిని తనకు యిస్తానన్నా సుబ్బారావంత ఆశ్చర్య పడే వాడుకాదు.

కానీ వీటన్నిటి కంటే ఆశ్చర్యమైన విషయం ఆర్నెల్లి వరకూ రాదనుకున్న మందులుకొన్న డబ్బు వచ్చిందనడం ప్యూను యీ సంగతి చెప్పగానే ప్యూన్ నీ తన చెవులనీ నమ్మకుండా కళ్ళమీద నమ్మకాన్నంతా పోగు చేసి స్వయంగా

---

❋ (ఒకడు వంకర మెడ వ్యక్తితో ఇలా ప్రశ్నించాడు)

ఏ రోయ్ నీవు కూడ ''దేవానంద్'' వయ్యావన్నమాట!

వంకర మెడ వ్యక్తి:- కాదురా బాబు ''మెడ నరం'' పట్టివస్తున్నా.




పెళ్ళి మెడికల్ బిల్‌లో వున్నది తన పేరో కాదో నని చూశాడు తనదే ఇంకేం? వెంటనే సంతకం చేసి పాతికా తీసుకొని పొద్దున్న ఖర్చుకోసం అప్పారావు దగ్గర అప్పు తీసుకున్న పది పైసలూ ప్యూన్ చేతిలో పడేశాడు.

సీటుకొచ్చి కూర్చున్నాడన్న మాటే గాని సుబ్బారావుకి పనేం చేయ బుద్ధి కాలేదు. ఇంత తొందరలో యీ డబ్బెలా తన చేతి కొచ్చిందో ఆలోచించి దర్యాప్తు జరిపితే తేలిన సంగతేమిటంటే అంతకు ముందు పాతుకు పోయిన చిత్ర గుప్తుడు నెల్లాళ్ళ సెలవుతో వెళ్ళాడనీ. అతని స్థానంలో ఓ 'దుర్మార్గుడు' వచ్చి అతని సీట్లో పేరుకు పోయిన బిల్సు అన్నిటినీ చెల్లా చెదరు చేసి. రెడ్ టిక్కులు కొట్టి పంపివేసి హాయిగా బీడీ కాలుస్తూ కూర్చున్నాడనీ. విదితమైంది.

'మహానుభావా నీలాంటి వాడా సీట్లో వుంటే ఎన్ని రోగాలొచ్చినా సంతోషంతో స్వీకరించిగలం' అనుకున్నాడు సుబ్బారావు. పోనీ ఆ కొత్తాయనకీ శుభ సందర్భంలో ఓ కాఫీ పోయిద్దామనే ఆలోచనొచ్చినా యేమో చెప్పలేం అసలే దుర్మార్గుడు ఇటు వంటి చిన్న రకం కాకాలకి లొంగక పోవచ్చు లొంగినా పలానా బ్రాండ్ బీరు గాని విస్కీ గాని పోయించు గురో అంటే? అందుకే చప్పున ఆ ఆలోచన నుండి పారి పోయాడు (పైన 'దుర్మార్గుడు' అని ఎందుకన్నామూ అంటే ఎప్పటి పని అప్పుడు చేసుకుని టైం ప్రకారం మాత్రమే వస్తూపోతూ సీటును అప్పు డేటు చేసుకునే వారిని చూస్తే చాల మంది 'బరువు'ల ఆశించే వారికీ చిటాలు కద ల్చని చిత్ర గుప్తులకీ. నచ్చడు అటు వంటివాడు ప్రభుత్వానికి మంచి చేసిన

కొద్దీ వీరి దృష్టిలో పరమ దుర్మార్గుడి కింద లెక్క.

ఈ విధమైన ఆలోచనల అనంతరం ప్యూన్‌చేత ఓ స్ట్రాంగ్ టీ తెప్పించుకొని తాగి ఓ సిగరెటు కాల్చి కూర్చున్నాడు సుబ్బారావు.

సుశీలను తల్చుకుంటే జాలేసింది-పెళ్ళయిన చాలారోజులకుగాని తన కోరికలను బయటపెట్టని అమాయకురాలు-పెళ్ళి చేయబట్టి పిల్లల తల్లయిందిగాని లేకుంటే చిన్నపిల్లే.

ఏమైనాసరే ఈ పాతికలో ఓ యిరవై పెట్టన్నా ఆమెకో చీర కొనాలి. అందమైన అంచుకల తెల్లచీర- యింటికి వెళ్ళి వెళ్ళగానే ఆశ్చర్యపడేట్లు ప్రయాణం కటించి ఆమెకు నచ్చిన చీరనే కొనిపించి అక్కడనుంచలా ఓ మాంచి పిక్చర్‌కి తీసుకుపోవాలి.

వెధవది ఎప్పుడూ ఉండేదే ఈ డబ్బు సమస్య. సుశీల చెప్పినట్లు ఈ వేడిపోయాక ఈ వయస్సు ఈసరదాలు రమ్మంటే వస్తాయా? వచ్చినా తీర్చుకోబుద్ధవుతుందా?

ఆలోచనలతో సుబ్బారావు బుర్ర భూగోళంలా తయారయింది.

ఎప్పుడూలేనిది నాలుగున్నరవగానే లేచి బయలుదేరాడు. మూర్తి, మిగతావాళ్ళూ ఒకటే విట్లూ గోలా- ఆఫీసు తాళాలు తనకందించి వెళ్ళిపోబోతున్న ప్యూన్‌కూడ ఆశ్చర్యపోయి ''అమ్మగారు పుట్టింటికెళ్ళేరేటి బా బు గా రూ' అంటూ విస్తుపోయాడు.

ఎందరేమన్నా చలించలేదు సుబ్బారావు. బ్రేకులు సరిగా పట్టడం లేదనే విషయంకూడ మర్చిపోయి తొందరగా సైకిలు తొక్కుకుని యిల్లు చేరాడు.

గుమ్మంలో అడుగుపెట్టేడో లేదో యిల్లెగిరిపోయేట్లు కేకలు వినిపించాయి.

''అదేటండమ్మగోరూ! కితం నెల యియ్యాల్సిన బాకీ యియ్యకపోతే ఎలాగండీ! గేదెని తోలుకొచ్చి పోసినంత కాలం పోయిందనుకున్నారు. మావిపించేసిందిగాక డబ్బులుగూడ మా మొగాన్నెయ్యకపోతే ఎ లా సస్తావనుకున్నారు ఇదేటియాపారమనుకున్నారా మరోటఅనుకున్నారా – తిండిగింజల్లాగే గడ్డిపరకలు కూడ కరవైపోయినాయి. మీ పేనాని ఉసూరుమని నోరులేని గొడ్డు సస్తాది. యియ్యాల బాబునడిగి నా డబ్బు నాకాదేశారా సరేసరి- నేపోతే అనక పరువు దక్కదు!''

పాలమనిషి అరుపుకు సుబ్బారావు గుండె ఆరంగుళం కిందికి జారింది. ఆ పాళాన పౌరుషంకూడ ముంచుకొచ్చింది. ఆలగాజనం! దబ్బిచ్చినంతకాలం మంచిగా దేవుడంటారు. ఏ మాత్రం అటూ యిటూ అయిందా పరువుతీసి బజార్లో పెడతారు.

స్థంబానికానుకుని దానికి సర్ది చెప్పలేక సతమతమయ్యే సుశీలను చూస్తే జాలే సింది. పాపం! తనకంటే ఆమె దే ఎక్కువ కష్టం. ఇందర్ని సమర్థించుకు రావాలి. అందులోనూ మధ్య తరగతి కుటుంబమంటే మాటలా?

పాలబాకీ నెలనెలా పెరిగిపోతోందని. ఉన్నదాంతోనే సరిపెట్టుకుంటానని చెప్పి ఒక పాలవాడిక మాన్పించేసింది సుశీల. పాలంటే తీసుకోడం మానేసిందిగాని దానికివ్వాల్సిన బాకీ ఒక్కసారి ఎక్కడ తేవడం?

పాపం సుశీల ఒక్కతే అటు వాళ్ళకి యిటు తనకి మధ్య నలిగి పోతోంది. సుబ్బారావులో సుశీలపట్ల ఎనలేని జాలి పుట్టుకొచ్చింది.

యేమైనా సరే దాని బాకీ దానికి తీర్చేస్తే గొడవ వొదిలి పోతుంది అను కున్నాడు. అనుకున్నదే తడవుగా సైకిల్‌కి స్టాండు వేసి వచ్చి 'ఎంత వ్వాలేమిటి' అనడిగాడు.

'అయమ్మనడుగు తెల్దేటి" దాని మాట. వాటం చూస్తుంటే ఆఫీసర్ని కూడ నువ్వు అనేట్టు వుంది అను కున్నాడు సుబ్బారావు తనకు ఆఫీసరి మీదుండే భయ భక్తులను పునస్కరించు కుని

సుబ్బారావు అడక్కుండానే "పావలా తక్కువ ఎనిమిది" అంది సుశీల సుబ్బా రావు గుండె మరో అంగుళం కిందికి జారింది. తిరిగి దాన్ని యధాస్థానంలోకి లాక్కుని ఓటుకోసం డబ్బు పంచే త్యాగిలా ముఖం పెట్టి "ఇంతోటి దానికి అంతంత మాట లెందుకూ యిం క—" అంటూ ఎనిమిదీ తీసి దాని మీదకు విసి రాడు.

అది మాత్రం తక్కువ తిందా? మొల నున్న పావలా బయటకు తీసి "ఇంతో టిదీ అప్పుడే యిచ్చెయ్య లేక పోనావూ" అంటూ అర చేతిలో ఓ మొట్టు పెట్టి యిచ్చింది.

తను వూహించుకు వచ్చిన ప్రోగ్రాం యిలా పాడైనందుకు సుబ్బారావు కొం చెం విచారించక పోలేదు. అయినా మించి పోయిందేమీలేదు. ఉన్న దానిలోనే ఓ చీర కొనొచ్చునని మనసులోనే సరి పెట్టు కున్నాడు.

స్నానం చేసి కాఫీ తాగుతూ అడిగాడు సుశీలని 'నీ కెన్ని తెల్ల చీర లున్నాయీ అని.

'ఇంకెన్ని? చిరిగినవి నాలుగు చాకలికి పడ్డది ఒకటి—"

"ఇంతేనా పద పద తయారవు చప కలో ఓ తెల్ల చీర కొనుక్కుందాం" అన్నాడు.

యే కళ నుందో సుశీల పేచీ పెట్ట లేదు.

"మీకూ నాకూ కలిపా యేవిటి ఖర్మ" విస్తుపోయింది. సుబ్బారావుకి నవ్వాగ లేదు. ఆగేసరికి వీధి తలుపు చప్పుడైంది

వెళ్ళి తలుపుతీసింది సుశీల. ఓ పెయ్యిలాంటి మూటతో అరసున్నాలా వంగి లోపలికొచ్చాడు చాకలి. సుశీల సంతోషానికి అవధుల్లేవు.

"నిన్ను బతికుండగా చూడగలిగానురా చాకలీ" అంది.

"మీరా నేనా" అన్నాడు విటు తెలియని చాకలి

కొత్తమాట లెవరివా అనుకుంటూ వీధిలోకి వచ్చి చాకలిని చూసి గతుక్కుమన్నాడు సుబ్బారావు. ఫస్టు వెళ్ళిన వారంలో తెస్తానన్న చాకలి యిప్పుడు తేవటం చూస్తే కోపమొచ్చింది. బట్టలన్నీ లెక్కచూసుకుని పెట్టెలో సర్దింది సుశీల.

మాసిన బట్టలు మూటగట్టాక "డబ్బులు బాబయ్యా" అన్నాడు చాకలి. సుబ్బారావులోని కోపం విజృంభించింది.

"ఇప్పుడట్రా తేవడం? నెల కెన్ని రోజులు?"

"ఆదేటండీ బాబయ్యా ముప్పయ్యి"

"రోజులుకాదు. రేవులు."

చాకలి తలొంచుకున్నాడు.

"నెలకో రేవు పెట్టడమే కాకుండా నెల మధ్యలో డబ్బులెలా వస్తయ్యనుకున్నావ్?" సుబ్బారావు రెచ్చిపోయాడు.

"నేనేటి సెయ్యను బాబయ్యా! ఎండగాస్తేనా? వూఁ వర్సం- ఎదవ్వాన ఒగ్గితేనా? నాకు మాత్తరం డబ్బు సేదేటి?" చాకలి మాటలింకా పూర్తికాలేదు.

"పోన్లెండి పాపం- యింకా వచ్చేడు నయం-" అంది సుశీల లోపలినుండే.

"డబ్బు ఫస్టుకే" సుబ్బారావు అక్కడినుంచి కదిలాడు.

"అలాగనకండి బాబయ్యా! చాకలి కారంకూడా అప్పుదెచ్చినాం. మీకు డబ్బియ్యకపోతే యింటికాడ పెళ్ళాం పిల్లలు పస్తే—"

చివరిమాట విని లొంగిపోయాడు సుబ్బారావు. దానికర్థం చాలా మందికి తెలియకపోయినా తను అనుభవ పూర్వకంగా తెల్సుకున్నాడు. బట్టలు లెక్కచూసి వాడి కివ్వాల్సిన పది రూపాయల చిల్లరా వాడికిచ్చి పంపి కుర్చీలో కూలబడ్డాడు.

"సమయానికి తెల్లచీరకూడా రేవునుండి వచ్చింది. నేను రెడీ" అంటూ వీటుగా తయారై వచ్చిన సుశీలను చూసి అర్థంలేని నవ్వు నవ్వాడు సుబ్బారావు.

---

❊ ఉపాధ్యాయుడు: "షేక్ స్పియర్" అంటే ఏవర్రా!

విద్యార్థి: మహావీరుడండీ.

ఉపాధ్యాయుడు: ఛ! వెదవ మంచి "సోషలిస్టురా!